క్లుప్తంగా

పెరటితోటల పెంపకంపై అవగాహన



కాటారం: పోషణమాసంలో భాగంగా మండలంలోని అల్లీపూర్ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో టీచర్ శ్రీలత శుక్రవారం పెరటితోటల పెంపకంపై పిల్లలకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న పెరటితోటల్లోకి చిన్నారులను తీసుకెళ్లి పలు రకాల కూరగాయల మొక్కల పెంపకం, వాటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

చిట్యాల: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం చేసే అంశంపై బీజేపీ ప్రభుత్వం నార్చుడు ధోరణి అవలంభిస్తుందని ఎమ్మార్పీస్ జిల్లా ఇన్‌చార్జ్ బట్టు విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ నేర్ల ఓదెలు ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టు విజయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు 28 ఏండ్లుగా మద్దతు తెలిపిన బీజేపీ ప్రస్తుతం దేశంలో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందన్నారు. ఎన్నో బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించుకుంటున్న బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టడం ప్రవేశపెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌ను వేలాది మందితో దిగ్బంధం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసారపు సాంబయ్య, శనిగరపు మొగిలి, కుమ్మరి నర్సింహారాములు, తోటపెల్లి పోషాలు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

మొగుళ్లపల్లి: అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన పాడుగుల సరేందర్ (57) రోజువారిలాగే గురువారం మేకలను మేపేందుకు వెళ్లాడు. సాయంత్రం సమయానికి మేకలు ఇంటికి తిరిగి వచ్చాయి కానీ సరేందర్ రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆచూకీ కోసం వెతికారు. కాగా శుక్రవారం అదే గ్రామ శివారులోని తూర్పాయకుంట దగ్గర అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. తన భర్త మృతిపై అనుమానంగా ఉందని మృతుడి భార్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

ఎస్పీని కలిసిన ఎస్సై

ములుగు: నూతనంగా ములుగు ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న పవన్‌కుమార్ శుక్రవారం ఎస్పీ గాష్ ఆలంకు మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాకేంద్రంలో విధులు నిర్వహించేక్రమంలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజాప్రతినిధులను, ఉద్యోగులను కలుపుకొని పోవాలని, పోలీసు శాఖకు చెడ్డ పేరు రాకుండా చూడాలని సూచించారు.

విద్యార్థుల ప్రతిభ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో శుక్రవారం 9, 10వ తరగతి విద్యార్థులకు శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పీవై లక్ష్మి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సంస్థ ట్రైనర్ ఉదయ్ సర్టిఫికెట్లను అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధిలో ముందుంచాలి

భూపాలపల్లి రూరల్: గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుంచాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు పొందిన గ్రామాల సర్పంచ్, కార్యదర్శులకు అవార్డులు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ లావణ్య సాగర్‌రెడ్డి, ఎంపీడీఓ అనిల్‌కుమార్, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉత్తమంగా నిలవాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సాశ్వికాస్ పురస్కార్ జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన మండలంలోని పది గ్రామ పంచాయతీలకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అవార్డుల ప్రదానోత్సవం, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన పంచాయతీల సర్పంచ్‌లకు, కార్యాదర్శిలకు ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు శుక్రవారం జ్ఞాపికలు, ప్రసంశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరిసింహమూర్తి, ఎంపీఓ విక్రమ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు అయ్యూబ్‌ఖాన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం, సన్మాన కార్యక్రమం ఎంపీపీ రాణిబాయి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. 9 అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన



భూపాలపల్లి రూరల్: అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

గ్రామ పంచాయతీలను కేంద్రం గుర్తించడం జరిగిందని అన్నారు. . మండలంలో 18 గ్రామపంచాయతీలకు 12 గ్రామ పంచాయతీలు ఈ అవార్డులకు ఎంపిక అవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతయ్య, మండల ప్రత్యేక అధికారి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి రఘువరన్, ఎంపీఓ ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: నేషనల్ పంచాయతీ అవార్డుల్లో భాగంగా ఎంపికైన పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుభద్ర షీల్డ్, సర్టిఫికెట్లను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌ల పాత్ర కీలకం అని అందరూ చాలా కష్టపడి పని చేస్తున్నారని అదే విధంగా ఇంకా కష్టపడి పని చేసి జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చే విధంగా పని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంట ఉమాదేవి, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, పీఆర్ఏఈ సురేష్, ఏపీఎం రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత పాల్గొన్నారు.



కాటారం: అవార్డులు అందుకున్న సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

చిట్యాల: మండలంలోని గ్రామాలను మరింతగా అభివృద్ధి పథంలో నింపాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఉత్తమ గ్రామాల సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అవార్డులు శుక్రవారం ప్రదానం చేశారు. తొమ్మిది విభాగాలలో 12 గ్రామపంచాయతీలకు 27 అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ రామకృష్ణ పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని పలు పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నిక కాగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల సర్పంచ్, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ అనిత, ఎంపీఓ సురేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో పానగల్లు, వెంకటేశ్వర్లపల్లి, దమ్మన్నపేట గ్రామ పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కాగా శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లను మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయ, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ గద్దం రాంప్రసాద్‌రావు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ పురస్కార్‌లో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి అధ్యక్షతన అవార్డులను పంపిణీ చేశారు. మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు 27 అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారసుజాతసంజీవరెడ్డి, ఎంపీడీఓ కృష్ణవేణి, జెడ్పీటిసి జోరుక సదయ్య, ఎంపీఓ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పలిమెల: మండలంలోని ముకునూరు, దమ్మూరు, పలిమెల, నీలంపల్లి, లెంకలగడ్డ, మోదేడు పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైయ్యాయి. ఆయా పంచాయతీలకు శుక్రవారం మండల కేంద్రంలో అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుచ్చక్క, మండల ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్, ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ కల్యాణి, ఏపీఎం రవికుమార్ పాల్గొన్నారు.



మల్హర్: మల్లారం సర్పంచ్ పద్మ, కార్యదర్శి రాజులకు అవార్డు అందిస్తున్న ఎంపీపీ



మహదేవపూర్‌లో..



మహాముత్తారంలో..



మొగుళ్లపల్లిలో..



మొగుళ్లపల్లిలో..



చిట్యాలలో..



టేకుమట్లలో..



రేగొండలో..



పలిమెలలో..

ప్రజా పోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేటి(శనివారం) నుంచి ఏప్రిల్ 15 వరకు సీపీఐ ప్రజా పోరు యాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ పార్టీ పట్టణ కార్యదర్శి సోతుక్క ప్రవీణ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవనంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా పోరు యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోతుక్క ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి, తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హామీల అమలు కోసం సీపీఐ ప్రజా పోరు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి విభజన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నేడు బయ్యారంలో ఈ పోరు యాత్రను రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన హనుమకొండలో ముగింపు భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. సతీష్, జోసెఫ్, శ్రీకాంత్, భద్రయ్య, షాబీర్, రమేష్, శ్రీనివాస్, పుప్పాల వనిత, లావణ్య, సుజాత, స్వరూప, సౌజన్య, తేజ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

భూపాలపల్లి రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ దశ అమలుపై శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ రెండవ దశలో చేయవలసిన కార్యక్రమాలు ఓడిఎఫ్, తడి చెత్త, పొడి చెత్త, వర్షపు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, సానిటేషన్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మరుగుదొడ్డికి రెండు గుంతల విధానం గురించి వివరించారు. జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ అధికారులు వెంకటేష్, భాస్కర్, నాగేందర్ రెడ్డి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

క్షయ వ్యాధిని అంతం చేయాలి



భూపాలపల్లి అర్బన్: ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



కాళేశ్వరంలో ..



కాటారంలో..

భూపాలపల్లి అర్బన్: దేశంలో క్షయ వ్యాధిని 2025వ సంవత్సరం వరకు అంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి సూచించారు. ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్యరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి పీహెచ్‌సీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం పీహెచ్‌సీ అవరణంలో డీఎంహెచ్‌వో శ్రీరామ్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షయ నివారణకు వైద్యారోగ్యశాఖతో పాటు అంగన్‌వాడి, మహిళ సంఘాల వారు కుడా సహకరించాలని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లుయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రభుత్వం బస్తీ, పల్లె దవాఖానాలను ఏర్పాటు చేస్తూ సిబ్బందిని నియమిస్తూ వైద్య సేవలను విస్తృతం చేస్తుందన్నారు. అనంతనం క్షయ వ్యాధి బారిన పడి నయం అయిన బాధితులను అధికారులు సన్మానించారు. వారితో పాటు ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైద్య సిబ్బందిని డీఎంహెచ్ఓ అభినందించి ప్రశంసపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దు, ఎంపీపీ లావణ్య, వార్డ్ కౌన్సిలర్ హారిక, డీప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీబీపై అవగాహన అవసరం

కాటారం: టీబీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని వైద్యురాలు మౌనిక అన్నారు. జాతీయ టీబీ దినోత్సవాన్ని పురస్కరించరుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో టీబీ వ్యాధిపై వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం: జాతీయ టీబీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కాళేశ్వరం పీహెచ్‌సీ నుంచి గ్రామంలో వైద్య సిబ్బంది టీబీని నిర్మూలిద్దాం ..టీబీ అంతానికి సామూహిక పోరాటం చేద్దాం అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుస్మిత, జెడ్పీటీసీ అరుణ, హెచ్‌వీ సమ్ము, ఏఎన్‌ఎంలు రాజమణి, వెంకటమ్మ, ఎల్‌టీ శ్రీనివాస్, కీరి, మగ్బూల్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మసుక్ అలీ, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ప్రభాకర్ గౌడ్

చిట్యాల: మండలంలోని నైన్‌పాకకు చెందిన మండ రమేష్‌గౌడ్ ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడు. దీంతో బాధితుడికి ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.15వేల విలువ గల చెక్కును సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై కేసు పెట్టడం దుర్మార్గం



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: రాహుల్ గాంధీపై కేసు పెట్టడం దుర్మార్గమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. 2019లో రాహుల్ గాంధీ ఒక సభలో ప్రసంగిస్తూ మోదీ ఇంటి పేరుతో ఉన్న వాళ్లందరూ దొంగలే అని అనడం జరగిందన్నారు. దీనికి ఇప్పుడు అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం మోదీ ప్రభుత్వానికి సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బడితల ప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బీర్తి పృధ్విరాజ్, నాయకులు రజినీకాంత్, చెంచుల మహేష్, పవన్ కుమార్, అప్పాల శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, సిలివేరు మనోజ్, దుర్గం ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

మల్హర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సుపర్‌వైజర్ సరస్వతి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలో తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో పోషకాహారంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ముందుకు విద్యార్థులకు పోషకాహారం, చిరు ధాన్యాల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.హ్యాండ్ వాష్‌పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రక్తహీనత రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన ఆహారంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్‌లు బిల్లకంటి ఉమేందర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ, అంగన్‌వాడీ టీచర్లు శైలజ, పద్మ, వరుణ, విజయ, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహాముత్తారం: పోషన్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గండికామారం, ఆంజనేయపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అదే విధంగా భోజనం చేసే సమయంలో చిన్నారులకు చేతులు శుభ్రపరుచుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయప్రద, పద్మ, విజయ, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



మల్హర్: అవగాహన కల్పిస్తున్న సరస్వతి



దుబ్యాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



మహాముత్తారంలో..

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

పలిమెల: మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పుష్పలత చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుచ్చక్క, ఎంపీటీసీ కల్యాణి, మండల ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్, తహసీల్దార్ స్రవంతి, ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు